ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 61 | ఆదివారం 02-03-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


## ఇసుక అక్రమ రవాణాపై..

# ఉక్కుపాదం

### ప్రభుత్వం చేపట్టే పనులకు అందుబాటులో ఇసుక

### అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్



**హైదరాబాద్,మార్చి1:** ఇసుక, ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే పనులకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ నుంచే ఇసుక సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ఖనిజాభివృద్ధి శాఖపై నిర్వహించిన సమీక్షలో సీఎం మాట్లాడారు. 'నిర్మాణరంగ సంస్థలకు అవసరమైన ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలి. సరైన ధరలకు సరఫరా చేస్తే అక్రమాలకు ఆస్కారం ఉండదు. హైదరాబాద్ నగరానికి మూడు వైపులా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలి. క్వారీలకు జరిమానాలపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. మైనర్ ఖనిజాల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలి' అని సీఎం ఆదేశించారు.ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. తొలుత గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేప్టటే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలన్నారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు.

గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

## రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్

# రాజకీయాలు

### హామీలు అమలు చేయలేక తనపై విమర్శలు
### అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మరు
### సిఎం రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు



**హైదరాబాద్,మార్చి1:** ఇచ్చిన హామీలు అమలు చేయలేక చతికిల పడ్డ సిఎం రేవంత్ రెడ్డి తనపై పడి ఏడుస్తున్నాడని, వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని, అబద్దాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై.. వ్యక్తిగతంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలకు విరుద్ధంగా బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు.. అవగాహన, అనుభవ రాహిత్యంతో, అసహంతో మాట్లాడుతు న్నారని ఆరోపించారు. తాను కేంద్ర మంత్రిగా చేసిన పనులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ చేస్తున్నానని.. కేంద్ర పథకాల్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుంది. తెలంగాణలో కేంద్రం చేపట్టిన రూ.10లక్షల కోట్ల విలువైన పనులను ఇప్పటికే వివరించాం. నేను ఇతర కేంద్ర మంత్రులను బెదిరించానని దిగజారుడు మాటలు మాట్లాడారు. కేంద్ర పథకాలను సమర్థంగా అమలు చేయాలని సీఎంలకు ఎన్నో లేఖలు రాశాను. సీఎంలతో సంబంధం లేకుండా రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని. దేశంలో నిర్మించే 7 టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటి తెలంగాణకు తెచ్చాను.

## ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో 8మంది

# సజీవసమాధి

### భౌతిక కాయాల వెలికితీతకు తీవ్రంగా కృషి
### సహాయక చర్యల్లో ఎక్కడా పొరపాట్లు లేవన్న మంత్రి జూపల్లి



**దోమలపెంట,మార్చి1:** ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది మృతి చెందినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈ మేరకు ప్రమాదంపై కీలక ప్రకటన చేశారు. ఉదయం టన్నెల్ ప్రమాదస్థల ప్రాంతానికి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి చేరుకుని అక్కడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు. ఆదివారం రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుందన్నారు. మిగిలిన వారి ఆచూకీకి మరింత సమయం పడుతుందని తెలిపారు. టన్నెల్ బోరు మిషన్ కట్ చేసి ఆపరేషన్ చేస్తున్నారని చెప్పారు. టన్నెల్ సహాయక చర్యలపై ప్రతిపక్షాలు ఘటనపై ఇష్టానుసారంగా మాట్లాడుతు న్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోవడం అత్యంత విచారకరమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. రాడార్ ద్వారా నలుగురి మృతదేహాలు ఒకచోట.. మరో ఇద్దరివి మరోచోట.. మరో ఇద్దరివి మరోచోట గుర్తించారని తెలిపారు. అక్కడ తవ్వకాలు జరుగుతున్నాయని.. రేపు మధ్యాహ్నానికల్లా మృతదేహాలు బయటపడే అవకాశం ఉందని ఎమ్మెల్యే వంశీ కృష్ణ పేర్కొన్నారు.

## "కాంగ్రెస్ పార్టీకి చివరి అవకాశం"గా

# మీనాక్షి నటరాజన్

రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి ఒక ప్రేరణ, పార్టీని ఈదేశంలోని అట్టడుగు ప్రజలకు చేరవేసే ప్రయత్నం లో రాజ్యాంగాన్ని కాపాడుదాం అంటూ విద్వేషరాజకీయలకు వ్యతిరేకం అంటూ ఒక వినూతన పద్దతిలో కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు భారత్ జోడో యాత్ర చేసారు. అంతటితో ఆగలేదు రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ డిక్లరేషన్ లో 50శాతం రిజర్వేషన్ ప్రకటన చేసారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ దామాషా అన్నారు.యువకులకు ప్రాధాన్యత అన్నారు. లీడర్ మేకింగ్ మిషన్ అన్నారు మొత్తంగా తెలంగాణా లో కాంగ్రెస్ పార్టీ తిరిగి గెలిస్తే అద్భుతాలు జరిగేవిదంగా రాహుల్ గాంధీ తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేసారు గెలిచిన తర్వాత రాహుల్ మార్క్ లేని కాంగ్రెస్ పాలన తో తెలంగాణా కాంగ్రెస్ ప్రభత్వం గ్రాప్ మెల్లగా తగ్గుతోంది. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు, పథకాలు అమలు లో కొంత ఇబ్బందులు ఉంటాయి అని సరిపెట్టుకున్నప్పటి, గెలిచిన ప్రజా ప్రతినిధులు అదృష్టం వరించి చట్ట సభల్లోకి వెళ్ళాం అనే సంతోషమే తప్ప సమర్థవంత మైన పాలన లేదు అనే నైరాశ్యంలో తెలంగాణా సమాజం ఉన్నది అనే విశ్లేషణలు సర్వత్రా నెలకొన్నాయి. ఈ సమయం లో తెలంగాణా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాక కాంగ్రెస్ పార్టీకి చివరి అవకాశంగా రాహుల్ గాంధీ సంధించిన బాణం, సరిగాకుంటే తెలంగాణా లో కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవు అనే టాక్ నడుస్తోంది"

మిగతా 2లో...




## కాంగ్రెస్ నుంచి మల్లన్న

# సస్పెండ్

### ఆదేశాలు జారీ చేసిన కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి



**హైదరాబాద్,మార్చి1:** కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిచినందుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేశారు. ఈమేరకు ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించ డమే కాకుండా బీసీ కులగణన ప్రతులు చించడంపై ఆ పార్టీ అధిష్టానం సీరియస్ అయింది. దీనిపై వివరణ ఇవ్వాలంటూ మల్లన్నకు ఫిబ్రవరి 5న షోకాజ్ నోటీస్ జారీ చేశారు. 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోరినా.. మల్లన్న నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిచినందుకు మల్లన్నను సస్పెండ్ చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదన్నారు. మల్లన్నను ఎన్నో సార్లు హెచ్చరించినా మార్పు రాలేదన్నారు. బీసీ కులగణన ప్రతులు చించడంపై ఏఐసీసీ సీరియస్ అయిందన్నారు. మల్లన్న చేసిన వాఖ్యలు చాల తప్పు అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెన్షన్‌పై టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. తీన్మార్ మల్లన్న విషయంలో ఏఐసీసీ నిర్ణయం తీసుకుందన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలతోనే తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారికి ఇది ఒక హెచ్చరిక అని ఆయన తెలిపారు.

## ఆరు గ్యారంటీలను అమలు చేయలేక బిజెపిపై తప్పుడు

# ఆరోపణలు

### బిజెపిపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తే ఎదురుదాడి తప్పదు
### సీఎం రేవంత్ రెడ్డి పై కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి ఫైర్



**తొలిసమయం, హైదరాబాద్ మార్చి 01:** హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయలేక సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై, వ్యక్తిగతంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఫైర్ అయ్యారు.

మిగతా 4లో...

# "కాంగ్రెస్ పార్టీకి చివరి అవకాశం"గా

# మీనాక్షి నటరాజన్

**రాహుల్ జోడో యాత్ర పుణ్యమా లేక సంపదను కాజేసిన గతప్రభుత్వ వ్యతిరేకతా!..ఏదైనా కావొచ్చు, ప్రజలే కాంగ్రెస్ కు అవకాశం ఇచ్చారు**

**తెలంగాణా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీగా తెలంగాణా సంపదను కాపాడాలి,కాంగ్రెస్ పార్టీ తెలంగాణా ఉద్యమ ఆకాంక్షల కోసం పనిచెయ్యాలి**

**"ఆమె ఓ కులానికి,డబ్బులు , తాయిలాలు, ప్రలోభాలకు లొంగుదు అనే అభిప్రాయాలు ఉన్నాయి,**

**ఒకవేళ అదే జరిగితే తెలంగాణా లో కాంగ్రెస్ కు పుట్టగతులు ఉండవు, కాంగ్రెస్ పార్టీ శాశ్వతంగా అదృష్యమే!**

రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి ఒక ప్రేరణ, పార్టీని ఈదేశంలోని అట్టడుగు ప్రజలకు చేరవేసే ప్రయత్నం లో రాజ్యాంగాన్ని కాపాడుదాం అంటూ విద్వేషరాజకీయలకు వ్యతిరేకం అంటూ ఒక వినూతన పద్దతిలో కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు భారత్ జోడో యాత్ర చేసారు. అంతటితో ఆగలేదు రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ డిక్లరేషన్ లో 50శాతం రిజర్వేషన్ ప్రకటన చేసారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ దామాషా అన్నారు.యువకులకు ప్రాధాన్యత అన్నారు. లీడర్ మేకింగ్ మిషన్ అన్నారు మొత్తంగా తెలంగాణా లో కాంగ్రెస్ పార్టీ తిరిగి గెలిస్తే అద్భుతాలు జరిగేవిదంగా రాహుల్ గాంధీ తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేసారు గెలిచిన తర్వాత రాహుల్ మార్క్ లేని కాంగ్రెస్ పాలన తో తెలంగాణా కాంగ్రెస్ ప్రభత్వం గ్రాఫ్ మెల్లగా తగ్గుతోంది. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు, పధకాలు అమలు లో కొంత ఇబ్బందులు ఉంటాయి అని సరిపెట్టుకున్నప్పటి, గెలిచిన ప్రజా ప్రతినిధులు అదృష్టం వరించి చట్ట సభల్లోకి వెళ్ళాం అనే సంతోషమే తప్ప సమర్ధవంత మైన పాలన లేదు అనే నైరాశ్యంలో తెలంగాణా సమాజం ఉన్నది అనే విశ్లేషణలు సర్వత్రా నెలకొన్నాయి. ఈ సమయం లో తెలంగాణా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాక కాంగ్రెస్ పార్టీకి చివరి అవకాశంగా రాహుల్ గాంధీ సందించిన బాణం, సరిగాకుంటే తెలంగాణా లో కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవు అనే టాక్ నడుస్తోంది"



"రాహుల్ గాంధీ వదిలిన బ్రహ్మాస్త్రం మీనాక్షి నటరాజన్ ఎంట్రీ కాంగ్రెస్ పార్టీకి ఇక చివరి అవకాశమే కావొచ్చు"

**తొలిసమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ మార్చి1:**
9ఏళ్ల తెలంగాణా పాలనలో జరిగిన సంపద దోపిడీకి వ్యతిరేకమో! లేక రాహుల్ జోడో యాత్ర, రాజస్థాన్ చింతన శిబిర్ డిక్లరేషన్ ప్రేరణా! లేదా తాడు ఎక్కోటోని కన్నా తల తన్నోతోడు ఉంటాడు, పొట్టోడి నెత్తి పోడుగోడు కొడితే పోడుగోటి నెత్తి దేవుడు కొట్టినట్లు అహంకార నిరంకుశ బురిడీ ప్రభుత్వాన్ని కొట్టేయడానికి సిఏం రేవంత్ రెడ్డి ఎంట్రీ తో తెలంగాణా లో కాంగ్రెస్ మెరిసింది.అలివి కాని హామీలు ఇచ్చింది అధికారం లోకి ఒచ్చింది, పధకాల అమలులో ప్రసవవేదన అనుభవిస్తున్న కాంగ్రెస్సు ప్రజలు సరిపెట్టుకుంటున్నారు. అయినా సమర్ధవంతమైన పాలన లేదు అనే నైరాష్యంలో తెలంగాణా సమాజం పడిపోయింది అనే విశ్లేషణలు వినపడుతున్నాయి

**"తెలంగాణా కాంగ్రెస్ పాలన లో జోడో యాత్ర, రాజస్థాన్ చింతన్ శిబిర్ డిక్లరేషన్ జాడలు లేవు"**

మొన్న నామినేటెడ్ పదవుల్లో గంపగుత్తాగా ఓకే సామజిక వర్గానికి అవకాశం ఇవ్వడం తో చెప్పింది ఒకటి అని చేసేది ఇంకోటా!అనే విమర్శలు కాంగ్రెస్ పార్టీ పై సర్వత్రా ఉన్నాయి రాష్ట్రంలో పాలన గాడి తప్పింది, మంత్రుల్లో ఐక్యత లేదు భూఅక్రమణలు, సంపద దోచుకోవడం తీరుతెన్నుల్లో మార్పు లేదు అదృష్ట జాతకులు గెలిచిన ఎమ్మెల్యేలు ఎవరికి వారే యి ష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారు అనే విశ్లేషకుల విశ్లేషణలు ఉన్నాయి

ఆమె తో ప్రక్షాలన లేకుంటే ఇక కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవు అనే టాక్ నడుస్తోంది. గతం లో మణిక్ ఠాఖుర్ కు అవినీతి మఖిలి అంటించి సాగనంపారు,దీపాదాస్ మున్షికి విసుగువచ్చింది, ఇప్పుడు మీనాక్షి నటరాజన్ ఎంట్రీతో కొంత అటెన్షన్ అయితే నెలకొన్నది, ఆమె నిరాడంబరత, మితభాషిత్వం, సింపుల్ సిటీ పైన్నే కాంగ్రెస్ పార్టీ ఫోకస్ అన్నట్లుగా ఉన్నది తెలంగాణా ఇచ్చిన పార్టీగా మీనాక్షి నటరాజన్ ఏమి చేస్తే కాంగ్రెస్ పార్టీ భలోపేతం అవుతుంది "తెలంగాణా ఉద్యమ ఆకాంక్షల నెరవెర్చాలి.విద్యా వైద్యరంగాల్లో సమూలమైన మార్పులు రావాలి, ఉపాది రంగాన్ని అభివృద్ధి చెయ్యాలి ముక్యంగా అన్ని రకాల సంపదను కాపాడాలి. తెలంగాణా ఐడెంటిటీని కాపాడాలి, తెలంగాణా రావడానికి కారణమైన అతి సాధారణ కాంగ్రెస్ నాయకుల శ్రమలు గుర్తించి ప్రియరిటీ ఇవ్వాలి అనే ఉద్యమ శక్తుల్లో ఉన్న అభిప్రయాలను పరిగణలోకి తీసుకుంటే బాగుంటుంది"

**జెండాలు ఎగిరేసి, జిందాబాద్ కొట్టడంతో కాంగ్రెస్ అధికారం రాలేదు**

గత ప్రభుత్వం పై తెలంగాణా సమాజంలో నెలకొన్న వ్యతిరేకత, జరిగిన సంపద దోపిడీ, తెలంగాణా ఉద్యమఆకాంక్షల వ్యతిరేకపాలనపై 9సంవత్సరాలు ఓపికను ప్రదర్శించిన ప్రజలు గులాబీ మార్కు ను చేరిపి మళ్ళీ కాంగ్రెస్ కు అవకాశం ఇచ్చారు అనే సోయిని మీనాక్షి నటరాజన్ తెలంగాణా కాంగ్రెస్ లో తెప్పించాలి,లేకుంటే ఇక కాంగ్రెస్ కు శాశ్వత ముగింపే అనే చర్చలు సర్వత్రా కొన సాగుతున్నాయి..

## శ్రీవేం కటేశ్వర స్వామి దేవస్థానం

## వికాస తరంగిణి శాఖ నిర్వహణలో 23 వ శ్రీ వారి బ్రహ్మోత్సవాలు

**తొలి సమయం తొర్రూరు మార్చి 1**
శ్రీ వేం కటేశ్వర స్వామి దేవస్థానం తొర్రూరు స్థానాచార్యులు ఓలేటి యాదగిరా చార్యులు ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల శ్రీకాంతాచార్యుల వేద మంత్రము లచే శాస్త్రో క్తంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. "శాశ్వత శనివార ఉపహార ప్రసాద కైంకర్య సేవ"లో భాగంగా ఈ శనివారం తొర్రూర్ వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారస్తులు రేవంత్ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్స్ యజమాని ప్రతాపని వెంకటేశ్వర్లు యాదమ్మ దంపతుల 50వ పెళ్లిరోజు వార్షికోత్సవ సందర్భంగ వీరి గోత్రం నా బిళ్ళ. మరియు తొర్రూరు వాస్తవ్యులు ఛాంబర్ ఆఫ్ ఆఫ్ కామర్స్ తొర్రుర్ లో పలు సేవలు అందిస్తు అందరి అభిమానాలు చూరగొన్న చిదురాల శ్రీనివాస్ ఉమా రాణి దంపతులు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఉపహార ప్రసాదం వితరణ చేశారు ఆలయ అర్చకులు వీరి గోత్రనామాలచే అర్చనలు చేసి ఆశీర్వచనం తెలియజేశారు తదుపరి ఆలయ కమిటీ వారు స్వామివారి శేష వస్త్రంతో



ఘనంగా సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు స్థానిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు వికాస తరంగిణి సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు గోమాత దర్శనం స్పర్శనం ప్రదక్షణం భక్తిశ్రద్ధలతోచేసి గోమాత అనుగ్రహం కూడా పొందారు

## పోటీదారులు ముగ్గురు

## టెండర్ మూడు కోట్లు...

**తొలి సమయం:భద్రాద్రి కొత్తగూడెం మార్చి 1**
కొత్తగూడెం ఏరియాలోని లైన్ మెయింటెనెన్స్ సంబంధించిన మూడు కోట్ల రూపాయల టెండర్ గత నెల 4వ తేదీన నోటిఫికేషన్ సేల్స్ అండ్ పర్చేస్ డిపార్ట్మెంట్ నుండి విడుదల చేశారు. గడిచిన నెల 24న టెండర్ తేది ముగుస్తుందని తెలిపారు. సింగరేణి ప్రాంతంలో 40 మంది కాంట్రాక్టర్లు ఉండగా ఈ టెండర్ ప్రక్రియలో ముగ్గురు మాత్రమే పాల్గొనడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఇతర ప్రాంతాల నుండి టెండర్ కోసం వచ్చిన కాంట్రాక్టర్లు ఓ జట్టుగా ఏర్పడి ముగ్గురు మాత్రమే పాల్గొనే విధంగా చేశారని ఆరోపణలు ఉన్నాయి. సింగరేణి అధికారులు ఈ టెండర్ కు సంబంధించిన విది,విధానాలను పునరాలోచన చేసి టెండర్ దఖాల ఛేసె ప్రక్రియలో జరిగిన ఒప్పందాలను వెలుగులోకి తేవాలని కొంతమంది మాటగా ఉంది. అయినను సంబంధిత అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు,ఎంపీలు



**తొలి సమయం వరంగల్ బ్యూరో**
ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరికైన మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డినీ నేడు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసం నందు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఎంపీలు కావ్య , పోరిక బలరాం నాయక్ , ప్రభుత్వ విప్పులు రామచంద్రనాయక్, లక్ష్మణ్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి , నాయిని రాజేందర్ రెడ్డి , రేవూరి ప్రకాష్ రెడ్డి, భూక్యా మురళి నాయక్ తో కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియ జేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దోమ్మాటి సాంబయ్య, మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి అభినందనలు తెలిపారు.

## భరత్ చంద్ర రెడ్డికి ఎమ్మెల్సీ ఇవ్వాలి

### మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్



**తొలి సమయం దంతాలపల్లి మార్చ్ 1**
దంతాలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి కి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలని అన్నారు. గత దశాబ్దికాలంగా కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో అండగా ఉంటూ మహబూబాబాద్ జిల్లాలోని ఎమ్మెల్యేలకు ఎంపీలకు భారీ మెజారిటీ వచ్చే విధంగా పనిచేసి గెలిపించారు. కాబట్టి వారికి ఎమ్మెల్సీ గా అవకాశం ఇవ్వాలని మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద డిమాండ్ చేస్తూ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్. మండల నాయకులు మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న.%బాఖ%.జానీ పాషా.దుండి వెంకటేశ్వర్లు. బాలాజీ. అనంతుల రామయ్య. గుండగాని సైదులు.రవి. సోమన్న.రాంరెడ్డి. శంకర్. తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ ఆర్ సదస్సుకు మేయర్, కమిషనర్ బల్దియా అధికారులు

### రాజస్థాన్ లో నాలుగు రోజుల పాటు సదస్సు

**తొలి సమయం వరంగల్ మార్చి 01 :**



రాజస్థాన్ రాజధాని పింక్ సిటీ జైపూర్ లో మార్చి 2- 5 వరకు జరుగనున్న 12 వ రీజినల్ ఆర్ ఆర్ ఆర్, సామాచార్ ఫోరమ్ జాతీయ సదస్సులో పాల్గొనేందుకు గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ అధికారులకు అరుదైన అవకాశం దక్కింది. తెలంగాణ రాష్ట్రంలో కేవలం వరంగల్ నగరానికి అవకాశం దక్కిన తరుణం లో మేయర్ కమిషనర్ తో పాటు సి ఏం హెచ్ ఓ హైదరాబాద్ నుంచి సీడీఎంఏ ఈ సదస్సులో పాల్గొనున్నారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లు జాతీయ సదస్సుకు హాజరు కావాలని సమాచారం అందిన నేపథ్యం జీ డబ్ల్యూ ఏం సి పరిధిలో గల 66 డివిజన్ ల వ్యాప్తం గా అమలవుతున్న వివిధ అభివృద్ధి పనులు, చెత్త శుద్ధీకరణ, స్వచ్ఛ వరంగల్ కార్యక్రమాల పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించనున్నట్లు అధికారులు తెలిపారు.

## రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపిన చీకటి కార్తీక్

**తొలిసమయం, కొత్తగూడెం మార్చి 01 :**



నేటి నుండి రంజాన్ మాసం ప్రారంభమవుతున్న దృష్ట్యా 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు కొనసాగించునున్న ముస్లిం సోదర- సోదరి మణులపై ఆ అల్లాహ్ దయ చల్లగా ఉండాలని యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ కోరారు. శనివారం రంజాన్ చంద్రవంక దర్శనంతో రంజాన్ మాసం ప్రారంభం కాబోతుతున్న నేపథ్యంలో ఈ రంజాన్ మాసం అందరికీ మంచి జరగాలని ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి పండగ సామరస్యతను కాపాడాలి అదేవిధంగా ఐక్యతగా నెలరోజుల పాటు రంజాన్ మాసాన్ని ఆధ్యాత్మికంగా ఆస్వాదించాలని ఆయన కోరారు. మరోసారి జిల్లా ప్రజలకు రంజాన్ మాస శుభాకాంక్షలు ఈ సందర్భంగా చీకటి కార్తీక్ తెలియజేశారు..

# ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు



**తొలి సమయం తొర్రూరు మార్చి 1**
మండలంలోని రంగాపురం క్రాస్ రోడ్ వద్ద తరుచు గా జరుగుతున్న ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేపించినట్టు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ కుమార్ తెలిపారు గతం లో పలుమార్లు ఈ ప్రాంతం లో ప్రమాదాలు జరిగాయి కాగా శనివారం సైతం రెండు ద్విచక్ర వాహనాలు డికొని ఓ వ్యక్తి ప్రమాదానికి గురికాగా సురేష్ కుమార్ స్పందించి సంబందిత అధికారులతో మాట్లాడి గంటల వ్యవది లోనే స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు రంగాపురం క్రాస్ వద్ద గత కొద్దిరోజులుగా వరుసగా జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు సురేష్ కుమార్ తెలిపారు మండలం లోని పలు గ్రామాల్లో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పరిశీలన చేసి, స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను గుర్తించి ఆయా రహదారుల పై స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయనున్నామన్నారు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్స్ ఉపయోగపడుతాయాన్నారు ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించి సహకరించాలని అధికారులు సూచించారు.సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పరిశీలన చేసి, స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను గుర్తించారు. స్థానికులు ఈ చర్యను స్వాగతిస్తూ, మరికొన్ని ప్రమాదకరమైన చోట్ల కూడా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు

# భక్తుల విశ్వాసం మాటన పూజారుల దోపిడి

**- రామయ్య భక్తుల మనోభావాలను కాపాడండి - ఎమ్మెల్యేకు సామాజిక కార్యకర్త కర్నే రవి వినతి**



**తొలి సమయం : భద్రాద్రి కొత్తగూడెం మార్చి 01**
భద్రాచలం, కోదండ రాముడు, అయోధ్య రాముడు, జానకి రాముడు అని, ఆ శ్రీరామచంద్రమూర్తిని భక్తులు ఆర్తితో పిలుచుకునే భద్రాచల క్షేత్రంలో భక్తులను విశ్వాసం మాటన కొందరు పూజారులు నిలువు దోపిడి చేస్తున్నారని, ప్రముఖ సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి అన్నారు. రామయ్య భక్తుల మనోభావాలను కాపాడాలని కోరుతూ.. శనివారం ఆయన భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావును ఆయన క్యాంప్ కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు.పవిత్ర గోదావరి తీరంలో జరిగే పిండ ప్రధానలకు వచ్చే భక్తులను ఆసరాగా చేసుకొని కొంతమంది దేవాలయ అధికారులు, పూజారులు ఓ సంఘంగా ఏర్పడి వారి వద్ద నుండి ఐదు వేల రూపా యలు నుంచి, ఇరవై వేల రూపా యలు వసూలు చేస్తున్నారని, అలాగే అస్తికలు గోదావరి కలపాలంటే మరో పూజ,మరో రేటు అంటూ పిండ ప్రధాన క్రతువు భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పూజారుల దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోతోంద ని, భద్రాద్రిలో దళారుల బెడద ఎక్కువగా ఉందని, ఆయన ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం రవి మాట్లాడుతూ..భక్తులను దోపిడీ చేస్తున్న పూజారులు,దేవస్థానం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని తాను చేసిన విజ్ఞప్తిపై ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సానుకూలంగా స్పందించారని తెలిపారు.భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఏ చర్యను కూడా ఉపేక్షించేది లేదని ఎంమ్మెల్యే స్పష్టం చేశారని, దేవస్థాన అధికారులతో మాట్లాడి తక్షణమే విచారణ జరిపి, బాధ్యు లైనవారిపై కఠిన చర్యలు తీసు కుంటామని, ఎమ్మెల్యే తనకు స్పష్టమైన హామీ ఇచ్చారని రవి పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా నాగా సీతారాములుకు
# టికెట్ ఇవ్వలంటున్న నియోజకవర్గ ప్రజలు



**తొలిసమయం, కొత్తగూడెం మార్చి01 :**
2018, 2023 కొత్తగూడెం అసెంబ్లీ టికెట్, 2024 ఖమ్మం ఎంపీ టికెట్ ఆశావాహుడిగా ఉన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా అవకాశం ఇచ్చి పార్టీ అధిష్టానం తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలనే డిమాండ్ కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తల నుండి వినబడుతుంది. గత 35 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ కోసం, కార్యకర్తలు కోసం ఆయన చేసిన సేవలు, తన ట్రస్ట్ ద్వారా జిల్లాలోని ప్రజలకు, కార్యకర్తలకు అండగ నిలబడి నాటి నుండి వారి కష్టసుఖాల్లో తోడుగా ఉన్న బీసీ వర్గానికి చెందిన నాగా సీతారాములు కు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వడం ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సామాజిక న్యాయం చేసినట్టు అవుతుందనే వాదన వినిపిస్తుంది. 2సార్లు ఎమ్మెల్యే టికెట్ వచ్చినట్టే వచ్చి చేజారినప్పటికీ పార్టీని వీడకుండా పార్టీ కోసం, కాంగ్రెస్ అభిమానుల కోసం, నియోజక వర్గం ప్రజల కోసం వారికీ సేవ చేస్తు, పార్టీని, ప్రజలను నమ్ముకుని తాను రాజకీయం చేస్తున్న నాగా సీతారాములు కు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి పార్టీ కోసం పనిచేసే వారికే పదవులు అనే కాంగ్రెస్ నినాదాన్ని మరోసారి అందరికి తెలియచేయాల్సిన అవసరం ఉందనే భావన కార్యకర్తల మనసులో ఉంది.

# బడ్జెట్ అంచనాల్లో కోతలే తప్ప నిధులు ఏవీ

**- లబ్దిదారులు, సంక్షేమ పథకాల్లో కోతపెట్టే ప్రమాదం - ప్రజా ప్రాధాన్యతతో అంచనాలు మార్చాలి**

**- పోలవరం నిర్వాసితులకు తక్కువ కేటాయింపు - సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు**



**విజయవాడ,మార్చి1:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో మాటల కోతలు, నిధుల కోతలు తప్ప ప్రజలకు ప్రాధాన్యత లేదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. శనివారం విజయవాడలోని బాలోత్సవ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో కలిసి ఆయన మాట్లాడారు. బడ్జెట్ అంచనాల్లో ప్రజలను పట్టించుకోలేదని, నిజాయితీ లేదని తెలిపారు. ఆదాయం పెరుగుతుందని చెప్పిన లెక్కలన్నీ మోసపూరితమని అన్నారు. అంచనాలు ఎక్కువచేసి చూపించి సవరణ అంచనాల్లో తగ్గించేస్తున్నారని, ప్రతిసారీ ఇదే జరుగుతోందని, ఇలాంటి లెక్కలు ప్రజలను మోసం చేయడానికి తప్ప మరొకటికాదని విమర్శించారు. రూ.15 వేల కోట్ల సొంత పన్నులు పెరుగుతాయంటే ప్రజలపై భారం వేయడమేనని అన్నారు. పన్నేతర ఆదాయం రూ.7 వేల కోట్ల నుండి రూ.19 వేల కోట్లకు పెంచారని, వాటికోసం భూములు అమ్ముతారా ఎర్రచందనం అమ్ముతారా ? సారా తాగించి తెస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని రాఘవులు నిలదీశారు. మొత్తం పన్నుల్లో కేంద్రం వాటా రూ.52 వేల కోట్ల నుండి రూ. 57 వేల కోట్లకు పెరుగుతుందని తెలిపారని, 15 ఏళ్లలో ఐదువేల కోట్ల రూపాయలు ఎప్పుడూ పెరగలేదని వివరించారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ.10 వేల కోట్లు పెరుగుతున్నట్లు లెక్కల్లో చూపించారని గతంలోనూ ఇలా పెంచి చూపించడం సంవత్సరాంతంలో తగ్గించడం ప్రజలను మభ్యపెట్టడానికి కాదా ? అని ప్రశ్నించారు. సూపర్‌సిక్స్ పథకంలో బ్జడెట్ ప్రారంభంలోనే మూడు ఎగిరిపోయాయని, మిగిలిన మూడు పథకాలు సగం నిధులకే పరిమితం అయ్యాయని విమర్శించారు. అంటే లబ్దిదారుల్లో కోత పెట్టడం, సంక్షేమ పథకాలు కుదించడం, లేదా బకాయిలు పెట్టడం వంటి చర్యలకు దిగుతారని అన్నారు. మహిళల నిధులు లేవని, యువతకు ఉపాధి లేదని అన్నారు. మొదటి సంతకం పెట్టిన డిఎస్‌సి ని మళ్లీ వాయిదా వేసిన ప్రభుత్వం వర్గీకరణను సాకుగా చూపడం సరికాదన్నారు. మొత్తం ఉద్యోగాలు ఎగ్గొంటేందుకు సాకుగా దీన్ని ఉపయోగించుకుంటున్నారని రాఘవులు ఆరోపించారు. రూ.48 వేల కోట్లు వ్యవసాయ బ్జడెట్ చూపించి 22 శాతం గ్రోత్‌రేట్ ఉంటుందని చెప్పడం ద్వారా కడుపునింపే మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టులో పోలవరానికి ఆరు వేల కోట్ల రూపాయలు చూపించారని, అది పూర్తవ్వాలంటే రూ.60 వేల కోట్లు అవసరం ఉంటుందని తెలిపారు. నిర్వాసితులకు రూ.30 వేల కోట్లపై బడి ఇవ్వాలని, అంచనాల పెరుగుదల ఉందని దానికి తగిన విధంగా కేటాయింపులు లేవని వివరించారు. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే వెలిగొండ, హంద్రీనీవా కూడా కేటాయింపులు సరిగా లేవని అన్నారు. రూ.1400 కోట్లు ఖర్చు పెడితే వెలిగొండ టన్నెల్ పూర్తవుతుందని, అలా చేయకుండా కాంట్రాక్టర్లకు కట్టబెట్టే కేటాయింపులు చేశారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మార్చి నుండి మే నెల వరకూ పొయ్యిమీద పెనంలా ఉంటుందని వార్తలు వస్తున్నాయని, ఇప్పటికే 54 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని, అంతేకాదని కోస్తా సహా తీవ్రపరిస్థితిని ఎదుర్కోబోతోందని?. అయినా బ్జడెట్లో ఎక్కడా ప్రజలను ఆదుకునే లెక్కలు కనిపించడం లేదని రాఘవులు ధ్వజమెత్తారు. ఐదేళ్లు వాళ్లు దోచుకున్నారు, ఇప్పుడు మేము దోచుకుంటామనే విధంగా ప్రభుత్వ తీరు ఉందని ఎద్దేవా చేశారు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కేంద్రం నుండి రాష్ట్రాలకు రావాల్సిన నిధుల్లో వాటాను పెంచాలని బ్జడెట్లో ఎక్కడా కేంద్రాన్ని కోరలేదని అన్నారు. ప్రస్తుతం కేంద్రం రాష్ట్రాలకు 32 శాతం వాటా ఇస్తోందని, దీన్ని 50 శాతానికి పెంచాలని అలా చేయకుండా రాష్ట్రాలను మోసం చేస్తుంటే నిధులు ఇవ్వాలని బ్జడెట్లో ప్రస్తావించకపోవడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. కేంద్రం 50 శాతం వాటా రాష్ట్రాలకు ఇస్తే ఎపిలో చాలా వరకూ సమస్యలు తీరుతాయని చెప్పారు. అయినా రాష్ట్రాల హక్కులను కేంద్రం కాలరాస్తున్నా దాని గురించి మాట్లాడకపోవడం అన్యాయమని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రజలకు ఉపయోగపడే పద్ధతిలో బ్జడెట్‌ను సవరించి నిధులు కేటాయింపులు చేయాలని రాఘవులు కోరారు. మూలధన వ్యయాన్ని తగ్గించుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, గత ప్రభుత్వంలోనూ ఇదే పద్ధతి అనుసరించారని రాఘవులు అన్నారు. పి 4 పేరుతో పేదవాళ్లను ధనవంతులు దత్తత తీసుకునే కార్యక్రమం పెట్టారని, అక్కడ ఒక 'పి' ఎగిరిపోయిందని తెలిపారు.

# పేద విద్యార్థులకు "సిద్దార్థ" ఓ వరం

**భవిష్యత్తు వెలుగుకు ఓ కొత్త మార్గం "సిద్దార్థ"**

**కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి : కూనంనేని**



**తొలి సమయం :భద్రాద్రి కొత్తగూడెం మార్చి 1**
సిద్ధార్థ గ్రూప్ ఆఫ్ ఒకేషనల్, పారామెడికల్ %ం% నర్సింగ్ కొత్తగూడెం కళాశాలలా కళాశాల వార్షికోత్సవం వేడుకలో ముఖ్యఅతిథిగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలను చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీ కలలను సాకారం చేసుకునే ప్రయత్నం చేయాలని ఓ నిర్దిష్ట లక్ష్యాన్ని పెట్టుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ చదువు ఎప్పుడైనా కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీనివాసరావు, డైరెక్టర్ మూర్తి, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ పుల్లారావు ఒకేషనల్ కాలేజ్ ప్రిన్సిపల్ రవి, పారామెడికల్ ప్రిన్సిపల్ రవి మరియు కళాశాలల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## బాణాల రాంబాబుకు
## నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**తొలి సమయం నర్సంపేట మార్చి01:**
బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట మున్సిపల్ 23 వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి బాణాల ఇందిరా భర్త బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాణాల రాంబాబు గుండెపోటుతో మరణించగా వారి పార్థివదేహానికి శనివారం పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని ఓదార్చి రాంబాబు అంతిమ యాత్రలో నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మాజీ కౌన్సిలర్స్, పట్టణ ఉపాధ్యక్షులు, పట్టణ పార్టీ ప్రచార కార్యదర్శి, వార్డు అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**తొలి సమయం మహబూబాబాద్ మర్చి 1:**
మాధవాపురం ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జెడిగా ఉదయ్ కిరణ్ ,డిఈఓ గా ప్రియాంక, హెచ్ఎంగా గౌతమి మరియు ఇతర పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు వివిధ సబ్జెక్టు టీచర్లుగా చేయడం జరిగింది. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సంకా బద్రి నారాయణ గారు మాట్లాడుతూ "ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎంతోమంది ఇంజనీర్లను, డాక్టర్లను, లాయర్లను చేయగలిగే శక్తి ఉపాధ్యాయ వృత్తికి ఉన్నదని , ఉపాధ్యాయులు ప్రతిరోజు ఒక పాఠం చెప్పడానికి వారు ఎంత సంసిద్ధమవుతారో మరియు విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచడానికి వారు ఎంత కృషి చేస్తారో స్వయం పరిపాలన ద్వారా విద్యార్థులు తెలుసుకోవచ్చని తెలియజేశారు".పదవ తరగతి విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమంలో ఒకరోజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా చాలా ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో జడ్జిగా వ్యవహరించిన చంద్రశేఖర్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం స్నేహలత, నాగయ్య, రమాదేవి, పరమాత్మ చారి, బాబు రెడ్డి , సుజాత, సౌభాగ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారంటీలను అమలు చేయలేక బిజెపిపై తప్పుడు ఆరోపణలు

**బిజెపిపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తే ఎదురుదాడి తప్పదు**

**సీఎం రేవంత్ రెడ్డి పై కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి ఫైర్**



**తొలిసమయం, హైదరాబాద్ మార్చి 01:**
హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయలేక సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై, వ్యక్తిగతంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఫైర్ అయ్యారు. సీఎం బాధ్యతారహితంగా, వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రాలకు సంబంధించిన ప్రాజెక్టుల మంజూరు, నిధుల కేటాయింపులో తనపై చేసిన ఆరోపణలను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. బీజేపీ గెలుపు కోసమో, రెచ్చగొట్టడం కోసమో రాజకీయాలు చేయదన్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి చేయాలనేదే తమ నినాదమని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ 150 కార్పొరేషన్లలో 50 శాతం బీసీ లకు కేటాయించిన సీట్లలో 30 సీట్లలో నాన్ బీసీలు గెలుచుకొని లబ్ధి పొందుతుంటే నోరు మూసుకొని కూర్చోవాలంటే వారికి జనాభా ప్రాతిపదికన హక్కులు రావాలని బీజేపీ పోరాడుతుందన్నారు. ఇది సీఎం రేవంత్ నిజస్వరూపమని మండిపడ్డారు. సీఎం అనుభవ రాహిత్యంతో మాట్లాడుతున్నారని, తాను తెలంగాణ అభివృద్ధిపై అనేక ప్రాజెక్టులపై ప్రజలకు వివరిస్తూనే ఉన్నానని చెప్పారు. గత పదేళ్లుగా అనేక కేంద్ర పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కొన్ని కేంద్ర ప్రభుత్వ పథకాల్లో రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించకపోవడం వల్ల అమలు చేయలేదన్నారు. పంటలబీమా, ఆయుష్మాన్ భవ ఉదాహరణలన్నారు.

**తప్పుడు ఆరోపణలపై ఎదురుదాడి**

కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. 14 నెలల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న వందరోజుల్లో ఆరు గ్యారంటీలు, 320 సబ్ గ్యారంటీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. అన్ని వర్గాల ప్రజల్లో వ్యతిరేకత చోటు చేసుకుందన్నారు. దాన్ని కప్పి పుచ్చుకునేందుకు, ప్రజల దృష్టిని మళ్లించేందుకు తనపై ఎదురుదాడి, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో నేడు అంతర్గత కుమ్ములాటలు, సీఎంపై అసంతృప్తి ఆయన మాట్లాడుతున్న విధానంలో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. తనను బ్లాక్ మెయిల్ అంటూ, బీజేపీని బెదిరించినంత మాత్రాన, అబద్ధాలు మాట్లాడినంత మాత్రాన ఆయనపై ఉన్న వ్యతిరేకతపోదన్నారు. నేడు తెలంగాణ ప్రజలు ఆయన మాటలు వినే పరిస్థితి లేదన్నారు.

**దిగజారుడు ఆరోపణలు**

అనేక హామీలకు నమ్మి ఓటేస్తే ఏది అమలు చేయలేదని ఏ సామాజిక వర్గం సీఎం రేవంత్ రెడ్డి మాటలను సీరియస్ గా తీసుకునే పరిస్థితులు లేవన్నారు. పెద్ద గొంతుతో మాట్లాడినంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావన్నారు. గతపదేళ్లుగా తెలంగాణలో ఏం చేశామనే విషయం ఇదివరకే ప్రజలంతా చూశారన్నారు. రూ. 10 లక్షల కోట్లతో చేసిన అభివృద్ధి గురించి రెండున్నరగంటలపాటు ఆర్టీసీ కళ్యాణ మండపం, పింగళి భవన్ లో వివరించామన్నారు. కేంద్రమంత్రి బెదిరిస్తున్నారని దిగజారి సీఎం మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇవన్నీ దిగజారుడు, దివాళా కోరు ఆరోపణలన్నారు. మూడున్నరేళ్లుగా అంకితభావంతో తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, కేంద్ర కార్యాలయాలు, విద్యాలయాలు, మౌలిక సదుపాయాలపై కేంద్రానికి వివరించి అభివృద్ధిని దరిచేర్చేలా నిర్ణయం తీసుకున్నామన్నారు.

**తనమీద తప్పు రుద్దితే ఊరుకునేది లేదు**

దేశంలో ఏడు టెక్స్ టైల్స్ పార్కులు వస్తే ఒకటి తెలంగాణకు ఇండస్ట్రీయల్, కోచ్ ఫ్యాక్టరీ, రీజినరల్ రింగ్ రోడ్డు వంటి కీలకమైన ప్రాజెక్టులను తీసుకువచ్చానన్నారు. నైతిక విలువలతో కూడిన రాజకీయాలకు తాను ప్రాధాన్యతనిస్తానని అన్నారు. అంతేగానీ ప్రాజెక్టులు అడ్డుకోవడం లాంటివి కూడా ఊహించడం తప్పే అవుతుందన్నారు. తాను చిన్నప్పటి నుంచి అయినా ఒక సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసేవాడినని, తాటాకు తప్పుళ్లకు భయపడబోనన్నారు. తనమీద తప్పు రుద్దితే ఊరుకోబోనన్నారు. దేశం ప్రజలకు హామీ ఇచ్చిన మేరకు వాటికి కట్టుబడి ఉండి వాటిని అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుతో మేనిఫెస్టోను ప్రకటించిందని ఇవన్నీ అమలు చేయాలని కేంద్రమంత్రి డిమాండ్ చేశారు. ఇవన్నీ అమలు చేయకుండా తనపై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. డిసెంబర్ 24 లోపల రెండు లక్షల ఉద్యోగాల గురించి మాట్లాడరెందుకని నిలదీశారు. రైతులకు సంబంధించి ఇచ్చిన హామీలు మాట్లాడే పరిస్థితి లేదన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా రూ. 15వేలు, కౌలు రైతులకు రూ. 15వేలు, రైతు కూలీలకు రూ. 12వేలు, పది పంటలపై అదనపు రూ. 5వేల బోనస్, రూ. 5 లక్షల ఇంటి స్థలం, విద్యాభరోసా కార్డు, పెన్షన్ రూ. 4 వేలు లాంటి విషయాలలో తన బాధ్యతను విస్మరించి ప్రవర్తిస్తున్నారని, గాలిమాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.

**ప్రజల సర్టిఫికెట్ చాలు సీఎం సర్టిఫికెట్ అవసరం లేదు**

తనకు రాసిన లేఖలో రూ. 1,66,569.31 కోట్ల నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రానికి కూడా ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన పరిస్థితి లేదన్నారు. మరీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టులకు ఎన్ని నిధులు కేటాయించారో? చెప్పాలని నిలదీశారు. ఈ ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వం ఎక్కడైనా హామీ ఇచ్చిందా? మేనిఫెస్టోలో పెట్టిందా? అని నిలదీశారు. సీఎం మాటలకు అధికారులే నవ్వుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. సీఎం ఇచ్చిన వివరాలను ఆయా మంత్రులవారీగా విభజించి జనవరి 23, నితిన్ గడ్కరీ, అశ్వనీ వైష్ణవ్, మనోహర్ లాల్ కట్టర్ లకు పంపించామన్నారు. ఇంత పద్ధతి ప్రకారం తాము పనిచేస్తామన్నారు. వాస్తవం ఈ రకంగా ఉంటే తాను ప్రాజెక్టులను అడ్డుకుంటున్నామని వితండవాదం చేసే ప్రయత్నాలకు తెరతీశారన్నారు. కేవలం రెండున్నర నెలల్లో ఇంత పెద్ద ప్రాజెక్టులు మంజూరు అవుతాయా? అని ప్రశ్నించారు. రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు మంజూరు చేయించిందే తానన్నారు. ఈ విషయంలో తాను కేసీఆర్ కు కూడా అనేక లేఖలు రాశానన్నారు. భూసేకరణపై 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం అందించాలని అనేకసార్లు విన్నవించామన్నారు. సీఎం రేవంత్ కు కూడా లేఖ రాశామన్నారు. రింగ్ రోడ్డుకు రాష్ట్ర ప్రభుత్వం వందకోట్లు కేటాయించిందన్నారు. త్వరలో మంజూరు కాబోతుందన్నారు. తొలిదశ పనులపై కేబినెట్ ఓకే చెప్పనుందని, దీనికి సీఎం సర్టిఫికెట్ అవసరం లేదని, తెలంగాణ ప్రజల సర్టిఫికెట్ ఉంటే చాలన్నారు.

**మెట్రో అలైన్ మెంట్ మార్చి రూ. 317 కోట్లకు పెంచారు**

రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఫేజ్ 2 రింగ్ రోడ్డును నిర్మించుకుంటామని అన్ని పత్రికల్లోనూ యాడ్ లు కూడా ఇచ్చారన్నారు. దీనితో కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. ఇన్ని లోపభూయిష్ట విధానాలకు పాల్పడుతూ తమపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే మెట్రో 2 ఫేజ్ కేంద్ర ప్రభుత్వం అనుమతి లభించిందన్నారు. సీఎం రేవంత్ రాగానే కేంద్రానికి లేఖ రాసి మెట్రో సమగ్రంగా లేదని 2024 జనవరి 4న ఢిల్లీకి హర్దీప్ సింగ్ పూరిని కలిసి కొత్త ప్రతిపాదన విషయాన్ని తెలిపారన్నారు. 2024 అక్టోబర్ 26 వరకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్లానింగ్, ప్రణాళిక కేంద్రానికి అందలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 234 కోట్లతో ప్రతీ కిలోమీర్ కు, 76 కి.మీ. పొడవుతో ప్రతీ కిలోమీటర్ కు రూ. 317 కోట్లకు పెంచుకుందన్నారు. తొలిదశలో ఫలక్ నుమా వరకు అయ్యే ఖర్చులో కేంద్రం రూ 1200 కోట్లు మెట్రోకు ఇచ్చామన్నారు. అఫ్జల్ గంజ్ లోనే దాన్ని ఆపివేశారన్నారు. ఇప్పుడు జరుగుతుందన్నారు. ఒక ప్రాజెక్ట్ ప్రతిపాదన వస్తే ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించాక కేబినెట్ లో సమర్పించాల్సి ఉంటుందన్నారు. మీకే పది నెలలు పడితే ఏ ప్రాతిపదికన కేంద్రం, బీజేపీ, కిషన్ రెడ్డి అడ్డుకున్నారని అంటారని? ప్రశ్నించారు. తెలంగాణలో చేపట్టే ఏ ప్రాజెక్టును ఆలస్యం, అడ్డుకునే అవకాశమే లేదన్నారు. మోదీ నేతృత్వంలో అన్ని పనులు సకాలంలో జరుగుతాయన్నారు. ముస్లిం రిజర్వేషన్ వ్యతిరేకతపై ఆంధ్రలో స్వతంత్రంగా బీజేపీ ప్రభుత్వం వస్తే రద్దు చేస్తామన్నారు. మతపరమైన రిజర్వేషన్లను రద్దు చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కలుపుతామని ఆ విషయానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. ముస్లింలకు ఇప్పకే ఈబీసీ రిజర్వేషన్లు కల్పించామన్నారు. హైకోర్టు తీర్పును గౌరవించడం ఏ రకంగా తప్పు అవుతుందో? సీఎం రేవంత్ చెప్పాలని నిలదీశారు.

# బిజెపికి కులగణనపై మాట్లాడే హకకు లేదు

**రీసర్వేలో పెద్దగా స్పందన రాలేదన్న మంత్రి పొన్నం**

**హైదరాబాద్,మార్చి1:** బీజేపీకి కుల గణన మీద మాట్లాడే హక్కే లేదు.. సుప్రీం కోర్టులో బీసీ కుల గణనకు వ్యతిరేకం అని బీజేపీ అఫిడవిట్ ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు.తెలంగాణలో 13 రోజుల పాటు కులగణన రీ సర్వేలో కూడా ఆశించిన సంఖ్యలో కుటుంబాలు తమ వివరాలు నమోదు చేసుకోలేదు. మొదటిసారి నిర్వహించిన కుల గణన సర్వేలో 3.56 లక్షల కుటుంబాలు వివరాలు నమోదుచేసుకోకుండా మిగిలిపోయాయి. ఈ క్రమంలో ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రెండో విడత కుల గణనకు తక్కువ స్పందన వచ్చిందని తెలిపారు. ఇది మమ్మల్ని తక్కువ చేసి చూపారు అనే వాళ్లకు సమాధానమని పేర్కొన్నారు. సర్వే రిజెక్ట్ చేసిన వాళ్ల కోసం అవకాశం ఇచ్చామని మంత్రి చెప్పారు. బీసీ మేధావులు, సంఘాలు కోరిక మేరకు మళ్ళీ అవకాశం ఇచ్చామన్నారు. మరోవైపు.. కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లకు పోస్టులో దరఖాస్తు ఫారం పంపినా దరఖాస్తు చేసుకోలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వాళ్ళు జనాభా లెక్కల్లో లేనట్టే.. సర్వేలో పాల్గొనని వాళ్లకు మాట్లాడే హక్కు లేదని దుయ్యబట్టారు. సాయంత్రం వరకు సర్వే పూర్తి వివరాలు వస్తాయన్నారు. కొందరు అధికారులు ఇండ్లలోకి రానివ్వలేదు.. వారిపై కుక్కలు కూడా వదిలారు.. వీడియోలు బయట పెడతామని పేర్కొన్నారు. బీజేపీ పొత్తున్న ఏపీలో కూడా మైనార్టీ రిజర్వేషన్ అమలులో ఉంది.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. త్వరలోనే 42 శాతం రిజర్వేషన్ చట్టం.. కేంద్రంలో బాధ్యత తీసుకుని బీజేపీ నేతలు సహకరించాలని తెలిపారు. 18 జిల్లాలో వంద శాతం సర్వే పూర్తి అయిందని.. సర్వేని తప్పు పట్టిన వాళ్ళు కూడా సర్వేలో పాల్గొనలేదని చెప్పారు. నమోదు చేసుకొని వారు జనాభా లెక్కల్లో లేరు.. వాళ్లకు అడిగే హక్కు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన చీకటి కార్తీక్



**తొలిసమయం, కొత్తగూడెం మార్చి 01 :**
హమాలీ కాలని వాస్యవ్యులు చింత జనార్ధన్ సరిత దంపతుల కుమార్తె వినిత పెండ్లి ప్రధానం వేడుకలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ వధువును ఆశీర్వదించారు. ఆయనతో పాటుగా మాజీ ఎంపీటీసీ పూనెం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బండ వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు గులాం మతిన్, పవన్, కల్లూరి సంపత్, రామ్మూర్తి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పవిత్రమాసం ప్రారంభం

**తొలి సమయం తొర్రూరు మార్చ్ 01**



కనిపించిన నెలవంక.. రేపటి నుంచి రంజాన్ రంజాన్ పవిత్రమాసం ఆదివారం నుండి ప్రారంభమవనుంది. దేశంలోని అన్నీ ప్రాంతాల్లో నెలవంక శనివారం కనిపించడంతో రేపటి నుంచి ముస్లింలు ఉపవాస దీక్షలు చేపట్టనున్నారు. కాగా, రోజా పాటించే ముస్లింలు నమాజ్‌కు మొదటి ప్రాధా న్యతనిస్తారు. నమాజ్ కోసం అన్ని మసీదుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు సహర్ నుంచి ఇఫ్తార్ వరకు ఉపవాసదీక్షలు పాటిస్తారు. రోజుకు ఐదుపూటల నమాజు చేస్తారు. 'తరావీహ్' నమాజులో ఖురాన్ పఠనం చేస్తారు.

## అమల్లోకి కొత్త వాహన చట్టం

**తనిఖీలు మొదలు పెట్టిన పోలీసులు**

**విజయవాడ,మార్చి1:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శనివారం నుంచి కొత్త మోటర్ వెహికిల్ యాక్ట్ అమల్లోకి వచ్చింది. ఇక, నూతన మోటార్ వాహన చట్టం అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై విజయవాడ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి గల్లీలో స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి.. రూల్స్ పాటించని వారికి భారీగా జరిమానాలు విధిస్తున్నారు. ఈక్రమంలోనే బెజవాడ పోలీసులకు వింత అనుభవం ఎదురైంది. ఓ వాహనదారుడు ట్రాఫిక్ సీఐ రామారావుతో వితండ వాదానికి దిగాడు. పోలీసులు తమ ఐడీ చూపించాలంటూ అతడు హల్‌చల్ చేశాడు.. నకిలీ పోలీసులు తిరుగుతున్నారంటూ నానా హంగామా సృష్టించాడు. దీంతో చివరకు తన ఐడీ కార్డు చూపించిన సీఐ రామారావు సదరు వాహనదారుడికి హెల్మెట్ లేకపోవడంతో ఫైన్ వేశాడు. అయితే, బెజవాడ ఘటనపై పోలీసులు సీరియస్ అయ్యారు. ఫేక్ పోలీసులు ఎవరూ ఉండరు.. ఐడీ కార్డు చూపించేందుకు పోలీసులు రెడీ అని తెలిపారు. అంతేకానీ, అనవసర వాగ్వాదానికి దిగొద్దు అని హెచ్చరించారు. పోలీసు యూనిఫామ్‌పై.. ఎవరూ ఏంటి అన్నది క్లియర్‌గా కనిపిస్తుంది అని పేర్కొన్నారు. పోలీసులకు వాహనదారులు అందరూ సహరించాలి అని సూచించారు. ఐడీ కార్డు చూపించేందుకు అభ్యంతరం లేదు.. కానీ, విధుల్లో ఉన్న పోలీసులతో వాగ్వాదం వద్దు అని ఏపీ పోలీస్ అధికారులు వెల్లడించారు. ఇక, ప్రస్తుతం 75 శాతం ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటిస్తున్నారని, మిగిలిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుని, నిబంధనలను పాటించేలా చేస్తామని ట్రాఫిక్ అడిషనల్ ఏసీపీ ప్రసన్న తెలిపారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఔట్ పోస్ట్ ఏర్పాటు

**హైదరాబాద్,మార్చి1:**
శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎయిర్‌పోర్ట్ ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఔట్ పోస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీపీ అవినాష్ మహంతి, ఎయిర్‌పోర్ట్ సీఈఓ ప్రదీప్ ఫనికర్, సీఐఎస్ఎఫ్‌డీజి మొహంక్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ.. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పరిధిలోని ప్రయాణికుల కోసం నూతనంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్.. శంషాబాద్ గ్రామంలో ఉండడంతో ఎయిర్‌పోర్ట్ ప్రయాణికులు ఫిర్యాదు చేయడానికి ఇబ్బందిగా మారిందని.. జీఎంఆర్ వారి సహకారంతో నూతన ఔట్ పోస్ట్ ప్రారంభించినట్లు సీపీ అవినాష్ మహంతి తెలిపారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కూడా జనాభా పెరిగిందని వారికోసం శంషాబాద్ గ్రామంలో ఉన్న శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ పనిచేస్తుందని.. కేవలం ఎయిర్ పోర్ట్ ప్రయాణికుల కోసం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ ఔట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని సీపీ తెలిపారు.

## పోసానికి స్వల్ప అస్వస్థత

**కడప రిమ్స్‌కు తరలింపు**

**అన్నమయ్య,మార్చి1:** సినీనటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణ మురళి శనివారం స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు. ఆయన అస్వస్థతకు గురవడంతో వెంటనే రాజంపేట సబ్ జైలు నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గుండెనొప్పి వచ్చినట్లు జైలు అధికారులకు పోసాని కృష్ణ మురళి చెప్పారు. రాజంపేట ప్రభుత్వ ఆస్పతికి జైలు అధికారులు తరలించారు. రాజంపేట ప్రభుత్వాస్పత్రిలో పోసాని కృష్ణ మురళికి వైద్యులు చికిత్స అందించారు. పోసానిని మెరుగైన వైద్యం కోసం రాజంపేట ప్రభుత్వాస్పత్రి నుంచి కడప రిమ్స్‌కు తరలించారు. కాగా.. అన్నమయ్య జిల్లా ఓబుళవారిపల్లె పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులో పోసాని కృష్ణ మురళిని అదుపులోకి తీసుకున్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101